# మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం

- ఎమ్మెల్యే ఆల సతీమణి మంజుల



భూత్పూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఆల మంజుల

భూత్పూర్, నవంబర్ 26: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించి మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో ఆమె స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అమలువుతున్న సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందుతున్నాయని, ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధిని విస్మరించకుండా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో రైతులకు రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, 24గంటల విద్యుత్ సరఫరా అందిస్తున్నారని ఆమె తెలిపారు. రానున్న రోజుల్లో ఆసరా పెన్షన్లను పెంచుతున్నట్లు, రూ.400లకే గ్యాస్ సిలిండర్‌ను ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటి ప్రచారాన్ని నాయకులు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు నర్సింహాగౌడ్, కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, బాలకోటి, ముడా డైరెక్టర్లు సాయిలు, చంద్రశేఖర్‌గౌడ్, మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణగౌడ్, నాయకులు మురళీధర్‌గౌడ్, అశోక్‌గౌడ్, గడ్డం రాములు, బోరింగ్ నర్సింహులు, ప్రేమ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం బాటిళ్ల పట్టివేత

కొత్తకోట, నవంబర్ 26: పట్టణ సమీపంలోని పెట్రోల్ పంపు వద్ద ఆదివారం నిర్వహించిన తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలి పారు. ఎస్సై కథనం మేరకు కొత్తకోటలోని ఓ వైన్ షాపులో పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామానికి చెందిన ముదినోళ్ల లక్ష్మన్న 180 క్వార్టర్ల మద్యం బాటిళ్లను తీసుకొని ద్విచక్రవాహనంపై తరలిస్తుండగా మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మద్యం విలువ రూ. 35,640 ఉన్నట్లు తెలిపారు. ఎక్సైజ్ నిబంధన ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో పేదలందరికీ లబ్ధి

- ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలం
- ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), నవంబర్ 22 : ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు మరింత లబ్ధి చేకూరేవిధంగా ఎన్నికల మ్యానిఫెస్టోను రూపొందించారని, దాని వల్ల రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆలవెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కౌకుంట్ల మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయన ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పార్టీకార్యకర్తలు, మహిళలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటువేయాలని కోరారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కేసీఆర్‌ను మూడోసారి కూడా ముఖ్యమంత్రి కావాలని, ప్రజల ఆశీర్వాదం కోరుతున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన మ్యానిఫెస్టోతో ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ ఫలం అందుతుందని తెలిపారు. ఇతర పార్టీల అభ్యర్థులు అవగాహన రాహిత్యంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కనబడుతలేదా అని ప్రశ్నించారు. మేము చేసిన పనులు కాంగ్రెస్ వచ్చిన తరువాత చేస్తామని చెప్పడం వారికే చెల్లిందన్నారు. వ్యవసాయానికి మూడు గంట కరెంటు చాలన్న రేవంత్‌రెడ్డిని, వారి అభ్యర్థులను తె లంగాణ నుంచి తరిమేందు కు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శివరాజు, మండల నాయకులు, సర్పంచులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఇస్రంపల్లి లో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

### అభివృద్ధికి ఆకర్షితులై..

దేవరకద్ర, నవంబర్ 26: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి వివిధ పార్టీల నుంచి బీఅర్ఎస్‌లో చేరడం జరుగుతుందన్ని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. అదివారం మండలంలోని బస్వాయిపల్లి, జీన్గురాల తదితర గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే ఆల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో నియోజకవర్గని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పేవన్నీ అబద్ధాలేనన్నారు. ప్రజలు వారి మాటాలు నమ్మకపోవడంతో బీఆర్ఎస్‌పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. గతంలో అధికారంలో ఉన్నపుడు అభి వృద్ధి చేయని వారు ఇప్పుడు అధికారంలోకి వచ్చి ఎం చేస్తారని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ప్రతి గ్రా మంలో తెలంగాణ వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి సహ కారంతో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్, భగ వంత్ గౌడ్, రంజిత్ గౌడ్, జెట్టి నర్సింహారెడ్డి, కర్ణం రా జు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

### కొత్తకోటలో..

కొత్తకోట, నవంబర్ 26: మండలంలోని పామాపురం గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు శనివారం రాత్రి సింగిల్ విండో చైర్మన్ వాసుదేవారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో వార్డు సభ్యులు కావాలి ఈశ్వరయ్య, వాకిటి రజిత, నాయకులు అనిల్‌కుమార్, సునీల్‌గౌడ్, సురేష్‌గౌడ్, మహేశ్, రాజేశ్, శివ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఉమా మహేశ్వర్‌రెడ్డి, హరిచంద్రారెడ్డి, గోపాల్, రాఘవేందర్‌గౌడ్, గోవిందునాయుడు, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పథకాలు దేశానికే ఆదర్శం



వెంకటాయపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దేవరకద్ర, నవంబర్ 26: సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమపథకాలు దేశానికే ఆదర్శమని వెంకటాయ్యపల్లి గ్రామ సర్పంచ్ సక్కరి ఆంజనేయులు అన్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి సీఎం కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివారించారు. వెంకటాయ్యపల్లి గ్రామంలో సర్పంచ్ సక్కరి ఆంజనేయులు తెలంగాణ రాకముందు, తెలంగాణ సాధించినంకా ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి , అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, గ్రామంలో జరిగిన అభివృద్ధిపై ప్రజలకు వివారించారు. ఎన్నికలు వస్తున్నందున్న ప్రతిపక్ష నాయకులు గ్రామంలో ఓట్ల కొసం వస్తుంటరని వారి మాటలు నమ్మరదన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే ఆలను భారీ మెజార్టీతో గెలి పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పార్వతమ్మ, ఉప సర్పంచ్ చంద్రకళ్ల, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కావలి బాల సాయి, రామాజంనేయులు, నరేశ్, సుధా, రంగయ్య, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

### పేదల సంక్షేమానికి కృషి

కొత్తకోట, నవంబర్ 26: పేదల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని అమడబాకుల, అప్పరాల గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే పేదల కోసం కేసీఆర్ బీమా, రూ.400లకే సిలిండర్, సన్నబియ్యం అందిస్తారన్నారు. అలాగే ఆగ్ర వర్ణ పేదల కోసం గురుకుల పాఠశాలలు, రైతుబంధు పెంపు వంటి పథకాలను చేపట్టబోతుదన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన ప్రచారం నిర్వ హించారు. అలాగే పట్టణంలోని వివిధ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుంతమౌనిక, వైస్ ఎంపీపీ వడ్డె శ్రీనివాసులు, కౌన్సిలర్లు సంధ్య, పద్మ, మహేశ్వరి, కొండారెడ్డి, రాములుయాదవ్, రామ్మోహన్‌రెడ్డి,తిరుపతయ్య, ఖాజమైనుద్దీన్,బాలకృష్ణ, బాబురెడ్డి, బీమా ప్రసన్నలక్ష్మి, యాదగిరియాదవ్, బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కొత్తకోటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మహిళా నాయకులు

# ఎమ్మెల్యే చిట్టెంను భారీ మెజార్టీతో గెలిపించాలి



అమరచింత పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అమరచింత, నవంబర్ 26: మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని పది వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మమ్మురంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లోని ఇన్‌చార్జిలు వారి పరిధిలోని ఆలయాలు, మసిదులో ప్రత్యేక పూజలను, ప్రార్థనలను చేసి ఇంటింటికి తిరుగుతూప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా చిట్టెం రామ్మోహన్‌రెడ్డి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు లక్ష్మి, సింధూ, లేనిన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్, పట్టణ అధ్యక్షుడు నర్సింహులుగౌడ్, రాజశేఖర్‌రెడ్డి, ఆయా వార్డుల ఇన్‌చార్జిలు మన్నన్, సయ్యద్ నయ్యర్‌పాషా, కలాంపాష, తోకలి రమేశ్, నరసింహా, పారుపల్లి సత్యన్న, జింక రవి, పెద్ద బాలరాజు, రాజేశ్వర్‌రెడ్డి, బాల్‌చందర్, హోటల్ రాజేశ్ తదితరులు ఉన్నారు.